# నారదమహాముని వివాహం

ఇందిరా రమణ

నారద ముని తోబుట్టువు కుమారుడు పర్వతముని. ఒకరోజు వీరిరువురూ భూలోకంలో సంచరించవలెనని కోరికతో ప్రయాణమైనారు. చిత్త వృత్తులు ఎలా వున్నా ఒకరి మనస్సులో భావాలు మరొకరికి చెప్పుకోవాలని ఒప్పందం చేసుకున్నారు. ఆ కట్టడిని అతిక్రమించిన ఎడల శాపశిక్ష అనుభవించవలెనని ఒక నిర్ణయం చేసుకొన్నారు. భూలోకంలో సృంజయ భూపాలునికి అతిథుల్లై అతని రాజభవనంలో వుండి భూలోక వింతలు చూడాలని నిర్ణయించుకున్నారు. సృంజయునికి ఆ విషయం తెలియపరిచారు.

సృంజయుడు వారికోరిక విని ఆనందభరితుడై ఇట్టి అదృష్టం కోరితే కూడా లభించేది కాదని భావించాడు. వారికి ఆతిథ్యం యివ్వడానికి అంగీకరించాడు. సృంజయుడు తన కుమార్తె సుకుమారిని పిలిచి వారికి పరిచయం చేసి ఈ రోజు నుండి మీకు ఈ సుకుమారి పరిచర్యలు చేయగలదని చెప్పాడు. రాజు సుకుమారితో "తల్లీ నీవు యీ మునీశ్వరులకు అత్యధిక భక్తిశ్రద్ధలతో దైవ భావంతో సపర్యలు చేయుము అని చెప్పెను. వారికి తగిన వసతులు చూడవలసిందని మంత్రికి చెప్పాడు.

రాయంచ నడకలతో అలరారుతూ పద్మముఖి విశాల నేత్రి అయిన ఆ సుభాంగి పరిచర్యలందుకొంటూ భూలోక సంచారము చేస్తూ వారిరువురూ కాలం గడుపుతున్నారు. ఇలా కొంత కాలానికి నారదముని తన హృదయంలో సుకుమారిని ప్రతిష్ఠించుకున్నాడు. ఆమెపై పట్టలేని గాఢానురాగం రేకెత్తింది.

మనస్సులోని కాంక్ష తెలియ చెయ్యలేక మేనల్లుడు గ్రహిస్తాడేమో అని భయం. సుకుమారి అంగీకరిస్తుందో లేదో అని సంశయం. రాజు తనది అత్యాశ అని కించపరుస్తాడేమోనని అనుమానం.

ఫలితంగా నారదుడు క్షీణించసాగాడు. మేనమామ వైఖరి చూసి పర్వతముని కారణం ఏమిటా అని ఆలోచించి దివ్యదృష్టితో అతని మనోభావాలను గ్రహించి బాధపడి లోలోపల మిక్కిలి కోపించాడు. ఒకరోజు పర్వతముని ఇక వుండబట్టలేక నారదముని దగ్గరకు పోయి "మామా మనలో మనము నిర్ణయించుకొన్న కట్టుబాట్లను అతిక్రమించి ప్రవర్తిస్తున్నావు. రాజకుమారి యగు సుకుమారిపై ప్రేమ పెంచుకున్నావు. నేను గ్రహించలేననుకున్నావా. మన నియమం ప్రకారం యీ విషయాన్ని నీవు నాతో చెప్పాలి. నేను గ్రహించేవరకు చెప్పలేదు. కనుక ఆ అలనామణిని పరిణయం ఆడని ఎడల నీ బ్రతుకే దుర్భరమవుతుంది. కనుక నీకామెతో వివాహం అయిన మరుక్షణమే నీ మోము వానర ముఖము వలె మారి చూసేవారికి అసహ్యం కలిగిస్తుందని శపించాడు.

ఆ భీషణ శాపం విని నారదుడు మరింత ఆగ్రహించి 'పర్వతా నీకు యికపై స్వర్గలోక ప్రవేశము లేక భూమిపై సంచరింతువు' అని తిరిగి పర్వతుణ్ణి శపించాడు. అకారణంగా తనను శపించిన మామపై కోపగించుకొని తపస్సు చేసుకొనుటకు పర్వతుడు అడవులకు వెళ్ళిపోయాడు.

ఈ విధంగా ఒకరినొకరు ఘోరంగా శపించుకొన్నారు. అయినా నారదుడు బాధను మరచి సృంజయుని సుకుమారిని తనకిచ్చి వివాహం చెయ్యమని అర్థించాడు. సృంజయుడు కుమార్తె అంగీకారం తెలుసుకొని వారికి వైభవంగా వివాహం జరిపించాడు.

సుకుమారిని వివాహం చేసుకొని నారదుడు తన చిరకాల వాంఛను నెరవేర్చుకున్నాడు. వివాహం జరిగిన వెంటనే నారదుని ముఖములో గొప్ప మార్పు వచ్చి క్రమేణా కోతి ముఖమువలె స్థిరపడిపోయింది. పర్వతుని శాప ప్రభావం వల్ల నారదుడు కోతిగా మారిపోయాడు. వికృతమయిన వానరవదనం చూచి కూడా సుకుమారి కొంచెమయినా ఈసడించుకొనక భర్తకు అత్యంత భక్తి శ్రద్ధలతో జాగరూకతతో పరిచర్యలు చేయసాగింది.

ఇలా కొంత కాలం అయిన తరువాత ఒక రోజు నారదుడు సృంజయుని నగర సమీప అరణ్యములకు సంచారార్థం పోయాడు. అక్కడ తపస్సు చేసుకుంటున్న పర్వతముని వచ్చి నారదుని పాదాలపై వ్రాలి "నాకు యీ భూలోకంలో బ్రతకడం దుర్భరంగా వుంది. శాపం మారలించవలసిందని" అంజలి ఘటించి ప్రార్థించాడు. నారదుడు— "ముందుగా శాపం యిచ్చింది నీవేగనుక మరలించవలసింది కూడా నీవే" అని చెప్పాడు.

ఆ పలుకులు విని పర్వతుడు అంగీకరించి నారదుని శాపమును మరలించెను. వెంటనే పర్వతుని శాపం విమోచనం కూడా జరిగింది. ఇరువురు సృంజయుని రాజధానికి చేరుకున్నారు. వారిరువురు వారి నివాస మందిరములోనికి పోయారు.

సుకుమారి శాప విముక్తుడైన నారదుణ్ణి చూచి గుర్తించలేక పరపురుషుడని దూరం తొలగిపోయింది. పర్వతుడు ఆ సాధ్వీమణిని సమీపించి "ఓ సుకుమారీ! ఇతడు నీ భర్తే అని వారి శాపవృత్తాంతం విమోచన వృత్తాంతం అంతా ఆమెకు తెలియపరచాడు. వారు తమలోకములకు పయనమైన సమయంలో సృంజయ భూపతిని ఆశ్రయించిన విప్రోత్తములు మంత్రులు, హితులు మొదలగు వారంతా సృంజయునికి మంచి వరమును ప్రసాదించమని వేడుకున్నారు.

అంతట నారదుడు రాజా! నీకు పుత్రులేరని నీవు బాధననుభవించుచున్నావు గదా! ఆ కొరవ లేకుండా చేస్తాను దేవతలను మించు పుత్రుణ్ణి నీకు ప్రసాదిస్తున్నానని అన్నాడు.

పర్వతుడు దేవతలపై ప్రత్యేకాభిమానంతో సృంజయునితో రాజా నీ పుత్రుడు అమరేశ్వరుని అధిగమించగలడు గాని చిరాయుర్దాయం మాత్రం లేదనెను.

అశనిపాతం వంటి ఆ వార్త విని సృంజయుడు ఆందోళనతో మునీంద్రా! పుత్రుణ్ణి ప్రసాదిం

చిరా వ్యథను అధికం చేస్తున్నావా" అని విలపించాడు.

నారదుడు సృంజయుని లేవనెత్తి "నీవు కలత చెందవద్దు. శచీపతి ఎల్ల వేళలందు నీ కుమారునకు కీడు చేయసంకల్పించును. ఆ విషయంలో నీవు చాలా జాగ్రత్తగా వుండవలెను. ఎట్టి పరిస్థితిలోనైనా నీ కుమారునకు ఆపద కలిగిన నీ ఎదలో నన్ను స్మరించుకో సత్వరమే అతనిని నేను ఉజ్జీవింప చేయగలనని" అభయమిచ్చాడు.

కొంతకాలానికి సృంజయునికి సద్గుణుడు, రూపవంతుడు అయిన కుమారుడు కలిగాడు. మరొక విశేషం అతని స్వేదం లాలాజలం మొదలగు విసర్జక పదార్థాలన్నీ కూడా బంగారంగా మారిపోతున్నాయి. ఆ నోటా ఆ నోటా యీ వార్త దేశం నలుమూలలా వ్యాపించింది. చివరకు చోరుల చెవిని గూడా పడింది.

ఒక రోజు రాత్రి చోరులు అతనిని అపహరించుకొని పోయి అడవిలో దించి అతని శరీరం అంతా కుళ్ళబొడిచి వెదికారు. వారి ఆశ నిరాశ అయింది. ఒక చిన్నం బంగారం కూడా కనిపించక శవాన్ని నిర్జనారణ్యంలో పారేసి వెళ్ళిపోయారు.

సృంజయుడు పిల్లవాడు కనిపించక నేల నాలుగు చెరగులా సేవకులను పంపి వెతికించాడు. చివరకు సిధిలావస్థలో నున్న కళేబరాన్ని తెచ్చి రాజు ముందుంచారు. దాన్ని చూచి రాజు బోరు బోరున విలపించాడు. కొద్ది సేపటికి నారదుని మాటలు గుర్తుకు వచ్చి మనస్సులో నారదుణ్ణి ప్రార్థించుకున్నాడు. వెంటనే నారదుడు ప్రత్యక్షమై కుమారుణ్ణి బ్రతికించి సృంజయుని బాధ పోగొట్టాడు.

సృంజయా ఈ విపత్తు దేవేంద్రుని వలన కలుగలేదుగాని ఎప్పటికయినా నీకు దేవేంద్రుని వలన కష్టములు తప్పవు అని హెచ్చరించి పోయాడు నారదుడు.

ఒకనాడు సురేశ్వరుడు వజ్రాయుధం వైపు చూచి వజ్రాయుధమా! నీవు బెబ్బులి రూపుతో అమాంతంగా సువర్ణ ష్ఠీవిని వధించమని ఆజ్ఞాపించాడు.

ఒక దినం సృంజయుడు అంతఃపుర సుందరీమణులతో కుమారునితో కలిసి భాగీరథీ తీర కారడవిలో మృగయా వినోదార్థం వెళ్ళాడు. అక్కడ వినోదాల్లో మునిగి ఆడి పిమ్మట జలక్రీడలో మైమరచి ఉన్న సమయంలో ఒక దట్టమైన పొదల మాటున ఇంద్రుని వజ్రాయుధం మాటుం. బెబ్బులి రూపుతో పొంచి చూస్తూ ఒక్క ఉదుటున మైమరచి ఆడుకొనుచున్న పిల్లవానిపై బడి చీల్చి చంపేసి మాయమై ఇంద్రుని చేరుకుంది.

అది చూచిన రాణివాసం సేవక బృందం అంతా ఆక్రోశించారు. వేటాడుతున్న రాజుకు ఆ కోలాహలం వినిపించి వెనుదిరిగి వచ్చి పుత్రునిపై బడి విలపించాడు. కొద్ది క్షణాలయిన తరువాత నారదుని వాక్యాలు గుర్తు వచ్చి మనసా వాచా నారదుణ్ణి ప్రార్థించుకున్నాడు. వెంటనే నారదుడు ప్రత్యక్షమై చిరంజీవిని బ్రతికించి చిరాయువు నొసగాడు.

నారదుడు ఇంద్రునితో పిచ్చికపై బ్రహ్మాస్త్రం అన్న విధంగా చేయుచున్నావు. పలు విధముల పరాభవము పొందుతున్నావు. అయినా వెనుక బుద్ధి మార్చుకొనలేకపోతున్నావు. యికపై యీ బాలునిపై నీ దృష్టి పడనియ్యవద్దు అని ఇంద్రునికి పిల్లవానిపై గల చిరకాల విరోధాన్ని పోగొట్టాడు.

సువర్ణ ష్ఠీవి జనకుని తరువాత బహుకాలం రాజ్యపాలన చేసి గొప్ప సామ్రాజ్యాన్ని, కీర్తిని సంపాదించుకున్నాడు.





## కలల భయం

హేమమాలినికి కలలంటే విపరీతమైన భయం. సాధారణంగా ఆమెకు కలలు రావు. అయితే వచ్చినప్పుడల్లా చాలా విచిత్రమైన కలలు వస్తాయి. సాధారణంగా వచ్చే కలలో ఆమె బాల్కనీలో నిలబడి వుంటుంది. హఠాత్తుగా విచిత్రమైన ఆకారం కలిగిన ఓ జంతువు వచ్చి ఆమెకు రెక్కలనిస్తుంది. రెక్కలతో హేమ గాలిలోకి ఎగురుతుంది. అంతలోకే హఠాత్తుగా నేలమీద పడిపోతుంది. ఈ కల అంటే హేమకు చాలా భయం.



అమితాబ్ బచ్చన్ లాంటి నటుడు చిత్ర పరిశ్రమకు ఎప్పుడూ అవసరమే. వయసు పైన పడితేనేం అతనో అద్భుతమైన నటుడు. ఆ మాటకొస్తే హమ్, జుమ్మా చుమ్మా చిత్రాల్లో మునుపెన్నడూ లేనంతగా యువకుడిలా కనిపించాడు. మరో అయిదేళ్ళవరకు అమితాబ్ హీరో పాత్రల్లో సునాయాసంగా నటించగలడు అంటున్నాడు సలీం — జావెద్ జంటలో ఒకడైన జావెద్ అక్తర్.